ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది: 19.06.2026 సమయం: 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. గవర్నర్, ముఖ్యమంత్రి ఎల్బీ స్టేడియంలో ఈరోజు యంగ్ ఇండియా ఎడ్యుకేషన్ కిట్ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.
2. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధికి ఎప్పుడు మద్ధతునిస్తుందని, అందువల్లనే మెగా బుల్లెట్ రైలు కారిడార్ల కోసం హైదరాబాద్ ను ఎన్నుకుందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు.
3. తెలంగాణలోని 20 ప్రధాన జిల్లాల్లో అధునాతన సైలోస్ - ధాన్యపు నిల్వల వ్యవస్థను ఆధునీకరించేందుకు చర్యలు తీసుకుంటోందని నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.
4. మూసి రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్‌కు రక్షణ మంత్రిత్వ శాఖ అధికారికంగా ఆమోదం తెలిపినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

----------------------------

**CM**

తెలంగాణ ప్రభుత్వం 2026-27 విద్యా సంవత్సరానికి ఇచ్చిన హామీని నెరవేరుస్తూ ఎల్బీ స్టేడియంలో యంగ్ ఇండియా ఎడ్యుకేషన్ కిట్ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించింది. గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలిసి దాదాపు 15 వేల మంది సంక్షేమ, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఈ కిట్లను పంపిణీ చేశారు. దీంతో పాటు విద్యా సంస్థలను మాదక ద్రవ్యరహితంగా ఉంచాలని గవర్నర్ విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.... విద్య కోసం బడ్జెట్లో అధికంగా నిధులు కేటాయించామని, భవిష్యత్తు తరాల కోసం నిధులు ఖర్చు చేస్తున్నామని అన్నారు.

**బైట్ ముఖ్యమంత్రి**

60 ఏళ్ల సుదీర్ఘ పోరాటం తర్వాత విద్యార్థుల బలిదానాలతో తెలంగాణ ఏర్పడిందని అన్నారు. తమ ప్రభుత్వం విద్యా శాఖను వికాసం వైపు నడిపిస్తోందని పేర్కొన్నారు.

**బైట్ ముఖ్యమంత్రి**

డెస్క్

---------------------------

**KISHAN**

రంగారెడ్డి జిల్లా తిమ్మాపూర్ రామాలయంలో జరిగిన 25వ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి హాజరయ్యారు. అంతకుముందు కందుకూరు మండలంలో రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ప్రాంతీయ రోడ్డు అనుసంధానం కోసం 87 కోట్ల కేంద్ర నిధులను వినియోగిస్తున్నట్లు పేర్కొన్నారు. కాంట్రాక్టర్లకు పెండింగ్‌లో ఉన్న చెల్లింపులను పరిష్కరించాలని రాష్ట్ర ఆర్అండ్‌బీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని కోరినట్లు తెలిపారు. రాబోయే ప్రధాన రవాణా మౌలిక సదుపాయాల గురించి వివరిస్తూ.. భారతదేశంలో ప్రణాళికాబద్ధంగా నిర్మించ తలపెట్టిన ఏడు బుల్లెట్ రైలు కారిడార్లలో మూడింటితో హైదరాబాద్ అనుసంధానం కానుందని ఆయన ప్రకటించారు. దాదాపు 10 లక్షల కోట్ల అంచనా వ్యయంతో ముంబై, బెంగళూరు, చెన్నై నగరాలను ఇది కలుపుతుందని చెప్పారు. దీనితో పాటు రీజినల్ రింగ్ రోడ్డు కోసం వేగంగా భూసేకరణ జరుగుతోందని పేర్కొన్నారు.

**PTC/RR**

-------------------------------

**RAMCHANDER RAO**

ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక ఓటర్ జాబితా సవరణ ప్రక్రియపై హైదరాబాద్‌లోని నాగోల్‌లో నిర్వహించిన ఒక వర్క్ షాప్‌లో తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు ప్రసంగించారు. ఓటర్ల జాబితాలను సవరించడానికి చేపట్టిన ఈ కార్యక్రమం ఒక రాజ్యాంగబద్ధమైన ప్రక్రియే కానీ, బీజేపీ సొంతంగా చేపట్టిన కార్యక్రమం కాదని స్పష్టం చేశారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి ఇప్పటివరకు ఇలా 11 సార్లు జరిగిందని పేర్కొన్నారు. ముస్లిం ఓట్లను లక్ష్యంగా చేసుకుంటున్నారంటూ తప్పుడు ప్రచారం చేస్తున్న కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం వంటి ప్రతిపక్ష పార్టీల తీరును ఆయన తీవ్రంగా ఖండించారు. కేవలం ఒకే పేరుతో రెండు చోట్ల ఉన్న ఓట్లు, మరణించిన వారి ఓట్లు, అక్రమ వలసదారుల ఓట్లను మాత్రమే తొలగిస్తారని ఆయన చెప్పారు. అసలైన ఓటర్లకు సహాయం చేయడానికి, తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టడానికి పార్టీ శ్రేణులు ఇంటింటికీ వెళ్లి బూత్‌లను సందర్శించాలని పిలుపునిచ్చారు.

**PTC/HYD**

---------------------------------

**UTTAM**

వరిని ఎక్కువగా పండించే 20 ప్రధాన జిల్లాల్లో అధునాతన సైలోస్ - ధాన్యపు నిల్వ కేంద్రాల ఏర్పాటును పరిశీలించడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం తన ధాన్యపు నిల్వ వ్యవస్థను ఆధునీకరించేందుకు చర్యలు తీసుకుంటోందని తెలంగాణ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. నిల్వ, రవాణా రంగ నిపుణులతో కలిసి దీనికి సంబంధించిన అవకాశాలను సమీక్షించిన ఆయన.. తొలి దశలో 50,000 మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల నెట్‌వర్క్‌ను అభివృద్ధి చేసే అవకాశం ఉందని పేర్కొన్నారు.

**PTC/ HYD**

-----------------------------

**NEET UG - 2026**

నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఆధ్వర్యంలో జూన్ 21న జరగనున్న నీట్ యూజీ (NEET UG)-2026 రీ-ఎగ్జామినేషన్ సజావుగా సాగేందుకు మల్కాజ్‌గిరి పోలీస్ కమిషనరేట్ పరిధిలో కఠిన ఆంక్షలు విధిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. శాంతిభద్రతల పరిరక్షణ కోసం భారతీయ నాగరిక్ సురక్షా సంహిత (BNSS) లోని సెక్షన్ 163 కింద ఈ ఆదేశాలు ఇచ్చారు. పరీక్షా కేంద్రాల చుట్టూ 200 మీటర్ల పరిధిలో ప్రజలు గుంపులుగా చేరడాన్ని పరీక్షా సమయంలో పూర్తిగా నిషేధించారు.

**డెస్క్**

---------------------------------

**MUSI**

మూసి రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్‌కు రక్షణ మంత్రిత్వ శాఖ అధికారికంగా ఆమోదం తెలిపింది. మూసి పునరుజ్జీవన ప్రాజెక్టులో ఇది ఒక ప్రధాన ముందడుగు. గోల్కొండ ఆర్టిలరీ సెంటర్ పరిధిలోకి వచ్చే 533.42 కోట్ల విలువైన 83.818 ఎకరాల భూమిలో బాపు ఘాట్‌ను గాంధీ సరోవర్ గా అభివృద్ధి చేయడానికి కేంద్ర ప్రభుత్వం వర్కింగ్ పర్మిషన్ మంజూరు చేసింది. ఈ అనుమతి లభించిన అనంతరం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. మూసి నదుల సంగమ ప్రాంతంలో ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టును చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి అనుమతి ఇచ్చినందుకు కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు, భారత సైన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.

**PTC/HYD**

---------------------------------

**MUSI**

మూసి రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్‌కు రక్షణ మంత్రిత్వ శాఖ అధికారికంగా ఆమోదం తెలిపింది. మూసి పునరుజ్జీవన ప్రాజెక్టులో ఇది ఒక ప్రధాన ముందడుగు. గోల్కొండ ఆర్టిలరీ సెంటర్ పరిధిలోకి వచ్చే 533.42 కోట్ల విలువైన 83.818 ఎకరాల భూమిలో బాపు ఘాట్‌ను "గాంధీ సరోవర్"గా అభివృద్ధి చేయడానికి కేంద్ర ప్రభుత్వం వర్కింగ్ పర్మిషన్ మంజూరు చేసింది. ఈ అనుమతి లభించిన అనంతరం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. మూసి

నదుల సంగమ ప్రాంతంలో ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టును చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి అనుమతి ఇచ్చినందుకు కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు, భారత సైన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.

**PTC/HYD**

-------------------------------

**యోగా - పెద్దపల్లి**

యోగా మన సంస్కృతి  అని ఆరోగ్యం మన సంపద అని పెద్దపల్లికి చెందిన యోగా గురువు పోతర్ల సాగర్ అన్నారు. ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది యోగాను తమ జీవితంలో భాగంగా చేసుకుంటున్నారన్నారు. రోజుకు కనీసం 20 నిమిషాలు యోగాకు కేటాయిస్తే ఆరోగ్యకరమైన శరీరం, ప్రశాంతమైన మనసు, ఆనందమైన జీవితం సొంతమవుతాయన్నారు.

**పీటీసీ - పెద్దపల్లి**

-------------------------------

**MEDAK**

మెదక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జూన్ 21వ తేదీ మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల 15 నిమిషాల వరకు జరగనున్న నీట్ NEET UG - 2026 పరీక్షను ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని మెదక్ జిల్లా కలెక్టర్ ప్రకటించారు.

**PTC/MDK**

---------------------------

**SAJJANAR**

మైనర్ డ్రైవింగ్‌ను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వి.సి. సజ్జనార్ స్పష్టం చేశారు. విద్యాసంస్థల యాజమాన్యాలతో జరిగిన ట్రాఫిక్ అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ.. మైనర్ డ్రైవింగ్‌కు సంబంధించి పాఠశాలలు డీమెరిట్ పాయింట్ విధానాన్ని అమలు చేయాలని, విద్యార్థుల రవాణాను నిశితంగా గమనించాలని

కోరారు. ఇటీవలి డ్రంక్ అండ్ డ్రైవ్ ఘటనల నేపథ్యంలో పాఠశాల బస్సు డ్రైవర్లను తప్పనిసరిగా పర్యవేక్షించాలని హెచ్చరించారు.

**PTC/HYD**

-------------------------------

**BHADRADRI**

అశ్వాపురం మండలంలో జూన్ 25 నుండి ప్రారంభం కానున్న ఓటరు నమోదు ప్రక్రియ కోసం కుటుంబ వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలని భద్రాచలం కొత్తగూడెం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి, పినపాక నియోజకవర్గ ఎన్నికల అధికారి బి. రాహుల్.. బూత్ స్థాయి అధికారులు, సూపర్‌వైజర్లను ఆదేశించారు. ఒక శిక్షణా కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. అర్హులైన ఓటర్లను కలిసి, ఎన్యుమరేషన్ ఫారాలను పంపిణీ చేసి, వాటిని జూలై 24 నాటికి సేకరించాలని అధికారులను నిర్దేశించారు. తప్పులు లేకుండా వాస్తవ వివరాలను నమోదు చేయాలని ఆయన అన్నారు. ఇంటింటికీ వెళ్లి నిర్వహించే ఈ ప్రక్రియను నిశితంగా పర్యవేక్షించాలని సూపర్‌వైజర్లను కోరారు.

**PTC/B.KGM**

---------------------------------

**VARTALAP**

గడిచిన 12 ఏళ్లలో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై గ్రామీణ, జిల్లా స్థాయి జర్నలిస్టులకు అవగాహన కల్పించేందుకు ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో మహబూబ్‌నగర్‌లో వార్తాలాప్ మీడియా వర్క్ షాప్‌ను నిర్వహించింది. ప్రజలకు వాస్తవ సమాచారాన్ని అందించడంలో మీడియా కీలక పాత్ర పోషిస్తుందని పీఐబీ మీడియా, కమ్యూనికేషన్స్ అధికారి వి.గాయత్రి అన్నారు.

**PTC/MBBN**

------------------------------

**ALLU ARJUN**

సంధ్యా థియేటర్ ఘటనకు సంబంధించి నటుడు అల్లు అర్జున్‌కు నాంపల్లి కోర్టు సమన్లు జారీ చేసింది. సోమవారం జరిగే విచారణకు హాజరుకావాలని ఆయనను ఆదేశించింది. ఈ కేసులో చిక్కడపల్లి పోలీసులు ఆయనను 11వ నిందితుడిగా చేర్చగా, థియేటర్ యాజమాన్యం మొదటి పది మంది నిందితులుగా ఉన్నారు. ఇప్పటివరకు ఈ కేసులో 19 మందికి సమన్లు అందాయి.

**PTC/HYD**

-----------------------------

**AIRPORT**

రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం.. ఎయిర్‌పోర్ట్స్ కౌన్సిల్ ఇంటర్నేషనల్ వరల్డ్ నుండి 'ఏసీఐ యాక్సెసిబిలిటీ ఎన్‌హ్యాన్స్‌మెంట్ అక్రిడిటేషన్ - లెవెల్ 2' గుర్తింపును సాధించినట్లు జీఎంఆర్ హైదరాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ లిమిటెడ్ ప్రకటించింది. దివ్యాంగులు, శారీరక కదలికలు తక్కువగా ఉన్న ప్రయాణికులకు అందరితో సమానమైన, సురక్షితమైన, గౌరవప్రదమైన ప్రయాణ అనుభవాన్ని అందించడానికి విమానాశ్రయం నిరంతరం కట్టుబడి ఉందనే విషయాన్ని ఈ గుర్తింపు తెలియజేస్తుంది. ప్రయాణికులందరికీ సమానమైన సేవలు అందించడంలో ఈ సౌకర్యాల లభ్యత అనేది అత్యంత కీలకమైన భాగమని సీఈఓ కదిర్ కదిరవన్ పేర్కొన్నారు. ఈ నిబంధనల పరిధిలో మరింత ముందుకు సాగడానికి విమానాశ్రయం సిద్ధంగా ఉందని చెప్తూ.. ఈ విజయాన్ని సాధ్యం చేసినందుకు భాగస్వాములందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

**PTC/ HYD**

-----------------------------

**VAKITI SRIHARI**

ఓటు వేయడం అనేది ప్రతి పౌరుడి రాజ్యాంగ హక్కు, ప్రజాస్వామ్య బాధ్యత అని మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. ప్రత్యేక సవరణ ప్రక్రియపై మఖ్తల్‌లో కాంగ్రెస్ బూత్ స్థాయి ఏజెంట్లకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. జూన్ 25 నుండి జూలై 24 వరకు

జరిగే ఓటర్ల సవరణ సమయంలో పార్టీ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. మఖ్తల్‌లో పెద్ద సంఖ్యలో ఓట్లను అక్రమంగా తొలగించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయనే ఆరోపణల నేపథ్యంలో.. అర్హత ఫారాలు ప్రతి ఓటరుకు చేరేలా ఏజెంట్లు చూసుకోవాలని ఆయన పేర్కొన్నారు.

**STRINGER/MBBN**

----------------------

**ALL INDIA RADIO : HYDERABAD**
**REGIONAL NEWS BULLETIN 19TH June, 2026**
**MSV:HR (Released at 15:56) PAGE NO: 01**

**PM-VISIT:**Prime Minister Narendra Modi has concluded his successful two-nation visit to France and Slovakia. During his visit to France, the Prime Minister attended the G7 summit in Evian. He also participated in bilateral talks with United States President Donald Trump, German Chancellor Friedrich Merz, British Prime Minister Keir Starmer and President of United Arab Emirates Sheikh Mohamed bin Zayed Al Nahyan, among others on the sidelines of the G7 summit. Earlier, Mr. Modi, along with French President Emmanuel Macron, jointly inaugurated the ‘Bharat Innovates’ event in Nice, France, which brought together leading startups, innovators, and venture capital funds from India, France, and other countries. NSD 9

**MYGOVINDIA:** Prime Minister Narendra Modi has said that the world today is engaging and investing in India. Sharing a social media post of MyGovIndia, Mr Modi noted that the country is always ready to do whatever is possible to contribute towards a better planet. The Prime Minister thanked 140 crore citizens of the country for facilitating India’s engagement with the world in a more impactful phase. NSD 6

**IAF- YOGA:**The Indian Air Force will commemorate the International Day of Yoga by organising yoga sessions across the length and breadth of the country. The Ministry of Defence said that events will be held from the high-altitude Mountains of Leh in the north to the beaches of Car Nicobar in the south, and from the eastern frontiers of Tawang to the sacred city of Dwarka in the west. The Ministry said that apart from Airwarriors and families, school children and NCC cadets will also participate in yoga being organised at various Air Force Stations across the country. NSD 7

**ALLU ARJUN:** The Nampalli Court has issued a summons to actor Allu Arjun regarding the Sandhya Theatre incident, directing him to appear for a hearing on Monday. The Chikkadpally police have named him as the eleventh accused (A11) in the case, while the theatre management comprises the first ten accused. So far, 19 individuals have received summons. PTC/HYD 5



**MUSI:** The Ministry of Defence has officially approved the Musi Riverfront Development project, marking a major step forward for the Musi Rejuvenation Project. The central government granted working permission to develop Bapu Ghat into "Gandhi Sarovar" on 83.818 acres of land valued at ₹533.42 crores, which falls under the Artillery Centre Golconda. Following this clearance, Telangana Chief Minister Revanth Reddy expressed his gratitude to Union Defence Minister Rajnath Singh and the Indian Army for permitting the state government to undertake this prestigious project at the confluence of the Musi rivers. PTC/HYD 8

**SAJJANAR:** Hyderabad Police Commissioner VC Sajjanar explicitly stated that underage driving would not be tolerated under any circumstances. Speaking at a traffic awareness meet with educational institution managements, he urged schools to implement a demerit point system for minor driving and closely monitor student transport. He also warned that schools must supervise bus drivers following recent drunk driving incidents, emphasizing that management cannot evade responsibility for mishaps occurring outside the school compounds. GHMC Commissioner RV Karnan and transport officials attended the meeting. PTC/ HYD 8

**UTTAM:** Telangana Irrigation and Civil Supplies Minister Captain N. Uttam Kumar Reddy stated that the state government is taking steps to modernize its grain storage system by considering the setup of advanced silos across 20 major rice-producing districts. Reviewing possibilities with storage and transport experts, he noted an initial phase may develop a 50,000 metric tonne capacity network. He clarified these silos would complement, rather than replace, existing procurement centers like self-help groups and cooperative societies. PTC/ HYD 7

**MEDAK:** The Medak District Collector announced that all arrangements are complete for the smooth, peaceful, and transparent conduct of the NEET (UG)-2026 examination, scheduled for June 21st from 2:00 PM to 5:15 PM at the Medak Government Degree College. A total of 481 candidates will appear at this single exam center in the district. Concerned departments are working in coordination to prevent any untoward incidents, and candidates must strictly follow the guidelines issued by the National Testing Agency. PTC/MDK 7

**BHADRADRI:** Bhadrachalam Kothagudem ITDA Project Officer and Pinapaka Constituency Election Officer B. Rahul instructed Booth Level Officers (BLOs) and supervisors to accurately record family details for the upcoming voter registration process starting June 25th in Ashwapuram mandal. Speaking at a training session, he directed officials to meet eligible voters, distribute enumeration forms, and collect them by July 24th. He emphasized entering factual details without errors and asked supervisors to closely monitor the door-to-door process.PTC/B.KGM 7

**VAKITI SRIHARI:** Minister Vakiti Srihari emphasized that voting is a constitutional right and a democratic responsibility for every citizen. Speaking at an awareness camp in Makthal for Congress booth-level agents on the Special Intensive Revision (SIR) process, he urged party members to remain alert during the voter revision from June 25 to July 24. He stated that agents must ensure eligibility forms reach every voter, especially amid allegations of attempts to illegally delete a large number of votes in Makthal. STRINGER/MBBN 7

**VARTALAP:** The Press Information Bureau (PIB) organized a "Vartalap" media workshop in Mahabubnagar to update rural and district-level journalists on central government welfare schemes and development initiatives over the past 12 years. PIB Media and Communication Officer V. Gayatri highlighted the media's vital role in delivering factual information to the public. Additionally, the workshop featured a session by experts on artificial intelligence (AI) usage in journalism, focusing on news gathering, data analysis, fact-checking, and digital content creation. PTC/MBBN 7

**AIRPORT:** GMR Hyderabad International Airport Limited announced that Rajiv Gandhi International Airport has achieved the ACI Accessibility Enhancement Accreditation – Level 2 from Airports Council International World. This recognition underscores the airport's ongoing commitment to providing an inclusive, seamless, and dignified travel experience for passengers with reduced mobility. CEO Kadhir Kadhiravan emphasized that accessibility is integral to delivering equitable traveler experiences, stating the airport's commitment to advancing within the framework and thanking stakeholders for making this achievement possible. PTC/ HYD 9



**RAMCHANDER RAO:** Telangana BJP State President N. Ramchander Rao addressed a workshop at Nagole in Hyderabad regarding the Election

Commission's Special Intensive Revision (SIR) process. He clarified that SIR is a constitutional exercise to clean voter lists, not a BJP initiative, and has occurred 11 times since Independence. He condemned opposition parties like Congress, BRS, and MIM for spreading false claims that Muslim votes would be targeted. Emphasizing that only duplicate, deceased, or illegal immigrant votes would be removed, he urged party workers to visit booths door-to-door to assist genuine voters and counter misleading propaganda. PTC/HYD 9

**KISHAN :** Union Minister G. Kishan Reddy, after laying foundation stones for roads in Kandukur mandal, attended the 25th anniversary Brahmotsavam at the Timmapur Ramalayam. Speaking to the media, he noted that ₹87 crores of central funds are being utilized for regional road connectivity, and he had urged state R&B Minister Komatireddy Venkat Reddy to resolve pending contractor payments. Highlighting major upcoming transport infrastructure, he announced that Hyderabad will connect to three of India's seven planned bullet train corridors—linking Mumbai, Bengaluru, and Chennai—estimated to cost up to ₹10 lakh crores. Furthermore, rapid land acquisition is underway for the Regional Ring Road. PTC/RR 9

**PM:** Prime Minister Narendra Modi will lay the foundation stone for a ₹25,016 crore coal gasification project in Lakhanpur, Odisha, on June 20. This initiative aims to strengthen India's energy security, boost industrial self-reliance, and reduce import dependency. The project will convert coal into syngas, a crucial raw material used to produce methanol, urea, ammonium nitrate, and synthetic natural gas. By adding value to domestic coal reserves and supporting chemical industries, this milestone project is set to drive robust economic growth while enhancing national financial and energy stability. DESK 8



**CM**: The Telangana government launched the Young India Education Kit initiative at LB Stadium, fulfilling its promise for the 2026-27 academic year. Governor Shiva Pratap Shukla and Chief Minister Revanth Reddy distributed kits to nearly 15,000 welfare and government school students. Additionally, the Governor administered an oath to the students to keep educational institutions drug-free. DESK 5

**HEADLINES**

1. Young India Education Kit Initiative Launched at LB Stadium by Governor and CM
2. Union Government Always Supports Telangana's Development, Hence Hyderabad Selected for Mega Bullet Train Corridors, Says Kishan Reddy
3. Telangana to Modernize Grain Storage with Advanced Silos Across 20 Rice-Producing Districts
4. Ministry of Defence Approves Musi Riverfront Project; CM Revanth Reddy Thanks Rajnath Singh

**ORDER**

CM – KISHAN – VAKITI SRIHAR – RAMCHANDER RAO – PM VISIT -

**BREAK**

UTTAM – MUSI – IAF YOGA –MEDAK – SAJJAR – BHADRADRI – VARTALAP - ALLU ARJUN – AIRPORT – PM – MY GOVINDIA - OTHER ITEMS IF ANY….